India Media Monitor

# TiE-2013 summit in Hyderabad

## Vaartha

**Date: 14/12/2013 | Edition: Hyderabad | Page: 11 | Source: Bureau | Clip size (cm): W: 11 H: 7**

Clip: 1 of 1

# హైదరాబాద్‌లో టిఐఇ-2013 సదస్సు

**హైదరాబాద్, డిసెంబరు 13:** ది ఇండస్ ఎంటర్‌ప్రెన్యూవర్స్ ఆధ్వర్యంలో భారత్‌లో పెద్ద ఎత్తున ఔత్సాహిక పారిశ్రామికవేత్తల సదస్సు నిర్వహిస్తున్నారు. టిఐఇ ఆధ్వర్యంలో జరిగే ఈ సదస్సులో 50వరకూ వెంచర్ క్యాపిటలిస్టులు, ప్రైవేటు ఈక్విటీ, ఏంజెల్ ఇన్వెస్టర్లు మొత్తం పాల్గొంటారు. ఈనెల 18నుంచి 20వ తేదీవరకూ జరిగే ఈ సదస్సు హైదరాబాద్ హెచ్ఐసిసిలో నిర్వహించాలని టిఐఇ నిర్ణయించింది. హెలికాన్ వెంచర్ పార్టనర్స్, యాక్సెల్ పార్టనర్స్, లైట్‌స్పీడ్, టివిఎస్ క్యాపిటల్, కాలరి క్యాపిటల్, వెంచరిస్ట్, సీపుల్‌క్యాపిటల్, యునిలైజర్ వెంచర్స్, శ్రీక్యాపిటల్, ఇండియన్ ఏంజెల్ నెట్‌వర్క్ వంటివి పాల్గొంటాయి. గెట్ డొమెస్టిక్ హెల్ప్‌డాట్‌కామ్ ఎండి మురళీబుక్కపట్నం మాట్లాడుతూ ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు పెట్టుబడులపరంగా ఎదురయ్యే సందేహాలు, సమస్యలు నివృత్తి చేసుకునే అవకాశం కలుగుతుందన్నారు. టిఐఇ కన్వీనర్ అనంత్‌రావు మాట్లాడుతూ ఈ సదస్సు ద్వారా ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు పుష్కల అవకాశాలు కల్పించడమేకాకుండా వారిఆర్థిక వనరుల సమీకరణకు తోడ్పాటునిస్తుందని అన్నారు.